

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శుక్రవారం 3 జనవరి 2025 పేజీలు 10


## సోలార్ విద్యుత్‌తో
# పర్యావరణానికి మేలు

### విద్యుత్ ఛార్జీలు ఆదా : పీఏసీ చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సోలార్ ద్వారా సౌరశక్తిని వినియోగిస్తే, భూమిపై కర్బన ఉద్గారాలు తగ్గుతాయని, దాని వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల లోని హేమ సాయి లేక్ టవర్స్ అపార్టుమెంట్స్ లో రూ. 53 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన 116 కె వి రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ని గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సహజ వనరులను ఉపయోగించుకోవడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. తరిగిపోతున్న వనరుల తరుణంలో సహజ సిద్ధమైన సౌర శక్తిని వాడుకొని సద్వినియోగం చేసుకుంటూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. 116 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుచేసిన మొట్టమొదటి అపార్ట్మెంట్ ఇదే కావడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. హేమ సాయి వెల్ఫేర్ అసోసియేషన్ ను గాంధీ ప్రత్యేకంగా అభినందించారు.తెలంగాణ ప్రభుత్వం.. పునరుత్పాదక శక్తికి సంబంధించిన ఏ కార్యక్రమం అయినా ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రిప్రగడ సత్యనారాయణ రావు , హేమ సాయి లేక్ వ్యూ టవర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ హరీష్ దామరాజు, వైస్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, సెక్రెటరీ శ్రీనివాస్ వోలేటి, ట్రెజరర్ రాజన్ బాబు, జాయింట్ సెక్రటరీ పరిమల్ సహు, అడిషనల్ సెక్రెటరీ ప్రతాప్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 4 సంవత్సరాలలో 100కోట్ల
# నిధులతో అభివృద్ధి

**▶▶ ఎంపీ నిధులతో వరద నీటి సమస్యకు చెక్ ▶▶ సమస్యల పరిష్కారం కోసమే డివిజన్‌లో పర్యటన -కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి**




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని పవన్ పురి కాలనీ, ఉదయ్ నగర్ కాలనీ, సూర్య నగర్ కాలనీ, ఎం.ఆర్.ఆర్ కాలనీ నందు జిహెచ్ఎంసి శానిటేషన్, జలమండలి, అధికారులతో కలిసి గురువారం పర్యటించి సమస్యలను పరిశీలించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంపాపేట్ డివిజన్ పరిధిలో గడచిన నాలుగు సంవత్సరాలలో దాదాపు 100 కోట్లు నిధులతో వివిధ అభివృ ద్ధి పనుల కు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా మహేశ్వరం నియోజకవర్గం ఇన్నర్ రింగ్ రోడ్డు వెలుపల నుండి జిల్లేలా గుడా మీర్ పెట్, బాలాపూర్, పహాది షరీఫ్, హస్తినాపురం, తదితర ప్రాంతాల నుండి చంపాపేట్ డివిజన్ లోకి వస్తున్న వరద నీరు రావడంతో ఇక్కడి లోతట్టు ప్రాంతాలలో చిన్న చిన్న రోడ్లు ఉండటం వల్ల సమస్య తీవ్రత ఎక్కువగా ఉందన్నారు. మంద మల్లమ్మ ఫంక్షన్ హాల్ నుండి సాగర్ రింగ్ రోడ్డు, ఎల్బీనగర్ చౌరస్తా నుండి కామినేని హాస్పిటల్, నగోల్ మీదుగా మూసి నదిలోకి ఇన్నర్ రింగ్ రోడ్డు వెంబడి ఒక టన్నల్ ను ఏర్పాటు చేయాలని ఎంపీ ఈటెల రాజేందర్ కోరగా ఎంపీ నిధులతో నిర్మిస్తామని

మిగతా 2లో

# ఐక్యతతో వడ్డెరులు హక్కులు సాధించుకోవాలి

**● వడ్డెరలను ఎస్‌టి జాబితాలో చేర్చాలి ● వడ్డెరలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**
**● అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర సదస్సులో గుంజ శ్రీనివాస్ డిమాండ్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సంచార, శ్రమ జీవులైన వడ్డెరలను దేశంలోని కొన్ని రాష్ట్రాలలో ఎస్ సి లుగా, ఎస్ టి లుగా పరిగణిస్తున్నట్లుగానే తెలంగాణలో కూడా తమని గిరిజన తెగల (ఎస్ టి)లో చేర్చాలని, వడ్డెరలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అఖిలభారత వడ్డెర, వోడ్, బోవి, బేల్దార్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. వడ్డెరల రాష్ట్ర సదస్సు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, దేశోద్ధారకభవన్ లో జరిగింది. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ఎంబిసి చైర్మన్ జెరిపాటి జైపాల్, అఖిలభారత వడ్డెర,

మిగతా 2లో

## రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా భరత్ గౌడ్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. జాతీయ బీసీ సంక్షేమ సంఘంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన వాల్దాస్ భరత్ గౌడ్‌ను నియమిస్తు సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా గురువారం భరత్ గౌడ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ ప్రజా సేవకు అంకితమవుతున్న నాకు ఈ పదవి ఇంకొంత బాధ్యతను పెంచింది, నిత్యం ప్రజల్లో ఉంటు బీసీ సంఘం బలోపేతానికి నా శక్తి మేరకు కృషి చేస్తానని పేర్కొంటు నా పై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసిన కృష్ణయ్య అలాగే నాకు సహాకారం అందిస్తున్న వీర మద్విరాజ్, సంఘం జాతీయ ఉపాధ్యక్ష్యులు గుజ్జ కృష్ణ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్న అని పేర్కొన్నారు.

# 4 సంవత్సరాలలో 100కోట్ల నిధులతో అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి** :కాలనీ వాసులకు హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. చంపాపేట్ డివిజన్ పరిధిలో ఉదయ్ నగర్ కాలనీ, పవన్ పూరి కాలనీ, ఎం.ఆర్.ఆర్ కాలనీ, సూర్య నగర్ కాలనీలలో అవసరమైన చోట సీసీ రోడ్డు పనులకు ప్రతిపాదనలు తీసుకొని రోడ్లను వేయిస్తున్నామని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో సిసి రోడ్,వాటర్ లైన్లు, భూగర్భ డ్రైనేజీ పనులను చేపడుతున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎ.ఈ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, జలమండలి వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, రాజేందర్, బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, ఉదయ్ నగర్ కాలనీ అధ్యక్షులు అనంతరెడ్డి, కాలనీ సభ్యులు నరసింహ, అమర్, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్, వేణు, ఏం.ఆర్.ఆర్ కాలనీ అధ్యక్షులు గంగాధర్ రెడ్డి, కాలనీ సభ్యులు దుర్గా రెడ్డి, మదన్లాల్ రామ్ నివాస్, నారాయణ సింగ్, శాస్త్రి, సత్తయ్య గౌడ్, పవన్ పురి కాలనీ సభ్యులు నర్సిరెడ్డి, మాధవరెడ్డి, యాదయ్య, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతో వడ్డెరులు హక్కులు సాధించుకోవాలి

**మొదటి పేజీ తరువాయి** :వోడ్, బోవి, బేల్దార్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్, మహిళా విభాగం జాతీయ అధ్యక్షరాలు వేముల తిరుమల దేవి, ప్రధాన కార్యదర్శి గుంజ రేణుక, యువజన విభాగం జాతీయ అధ్యక్షులు మంజల రమేష్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మంచవు రమ తదితరులు ప్రసంగించారు. ఎంబిసి చైర్మన్ మాట్లాడుతూ .. గత ప్రభుత్వాలలో వడ్డెర్లకు అన్యాయం జరిగిందని, ప్రస్తుతం వడ్డెరలంతా ఐక్యతతో పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. వడ్డెరలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రాధాన్యత ఇచ్చే విధంగా, ఇతర సామాజిక వర్గాలకు ఇస్తున్న మాదిరిగా బీమా, రాయితీలు తదితర సదుపాయాలు కల్పించే విషయాలను ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్ళి వాటిని సాధించుకునేందుకు తన వంతు పాత్ర పోషిస్తానని అన్నారు. సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ మాట్లాడుతూ .. వడ్డెరలను ఎస్ టి జాబితాలో చేర్చేందుకు పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. వడ్డెర కాంట్రాక్టర్ల కోసం కో- ఆపరేటివ్ సొసైటీలకు గత ప్రభుత్వాలు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్ను ప్రస్తుతం 3 శాతానికి (వడ్డెరలు, సగరలు కలిపి) కుదించారని, దానిని యధావిధిగా 15 శాతానికి పెంచాలని కోరారు. వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి , ఐ ఎన్ టి యు సి తెలంగాణ అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ ... వడ్డెర్లు, ఎరుకుల, యానాది, లంబాడీలు, డి.ఎన్.టి సంచార జాబితాలో ఉన్నారని, 1970లో అనంతరం ఏర్పడిన కమిషన్ ఎరుకుల, యానాది, లంబాడీలను, ఎస్.టి (గిరిజన తెగలు) లో చేర్చి, లిపి లేని కారణంగా వడ్డెరులను బిసి ఎ లో చేర్చి వడ్డెర్లకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. మన రాష్ట్రంలో దాదావు 35 లక్షల జనాభా ఉన్నప్పటికీ గత ప్రభుత్వాలు తీరని ద్రోహం చేశారన్నారు. అలాగే కాంట్రాక్టులలో సొసైటీలకు సాల్వెన్సి లేకుండా క్లాస్2 వరకు రిజిస్ట్రేషన్స్ చేయాలని, ఇఎండి లేకుండా ప్రభుత్వరంగ సంస్థలలో 25 శాతం రిజర్వేషన్ పనులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. 50 ఏళ్లు నిండిన వడ్డెరలకు నెలకు రూ.4 వేల ఫించన్ ఇవ్వాలని, మైనింగ్ లో వడ్డెర కో-ఆపరేటివ్ సొసైటీలకు 30 శాతం రిజర్వేషన్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మైనింగ్ క్వారీలపై విచారణ జరిపి వారి లైసెన్స్ రద్దు చేసి వడ్డెరలకు రావలసిన వాటాను వెంటనే ఇప్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంజల హనుమయ్య, కార్మిక విభాగం అధ్యక్షులు సాతల గోపాల్, ప్రధాన కార్యదర్శి ఇడగోటి నగేష్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఇడగోటి పార్వతి, యువజన అధ్యక్షులు బొంత చిరంజీవి, యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ బోదాసు శ్రీనివాస్, సంఘం అధ్యక్షులు రేపన్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ తో కేఎస్ పీపీ అవగాహన

## 2.5 కోట్ల మంది భారత పౌర సేవకుల సామర్థ్యం బలోపేతం లక్ష్యం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారత ప్రభుత్వంలోని కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ (సీబీసీ) తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) గురువారం న్యూఢిల్లీలోని సీబీసీ కార్యాలయంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వంలోని మానవ వనరుల నిర్వహణ పద్ధతులను మెరుగుపరచడం ,భారతదేశంలోని 2.5 కోట్ల పౌర సేవకుల సామర్థ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ నాలెడ్జ్ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకుంది. ఈ అవగాహనా ఒప్పందంపై సంతకాల కార్యక్రమం లో, కేఎస్ పీపీ తరఫున డీన్, పూర్వ రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్,డాక్టర్ షరీక్ హసన్ మనజీర్ లు: సీబీసీ ప్రతినిధి బృందంలో మానవ వనరుల విభాగం సభ్యుడు డాక్టర్ ఆర్. బాలసుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి ఎస్.పీ. రాయ్, ఇతర అధికారులు రాహుల్ పోర్వాల్, నికితా సురానా తదితరులు పాల్గొన్నారు. భారత ప్రభుత్వం, దాని మానవ వనరుల అభ్యసాలు, సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను చేపట్టడం ద్వారా భారతదేశం యొక్క అమలు సామర్థ్యాన్ని సమూలంగా పెంచాలని లక్ష్మించింది. ఈ అంశంలో సీబీసీ ముందంజలో ఉండి,వివిధ మంత్రిత్వ శాఖ ల పరిధిలోని విభాగాల కోసం సామర్థ్యాలను పెంపొందించే ప్రణాళికలను రూపొందించింది. అమలు చేయడానికి కృషి చేస్తోంది. దీనికోసం సీబీసీ సమగ్రమైన, ముందు చూపుతో కూడిన వ్యూహాలను అభివృద్ధి చేయడానికి ప్రముఖ సంస్థ లతో వ్యూహాత్మక జ్ఞాన భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకుంటోంది. ఈ నాలెడ్జ్ పార్టనర్ షిప్ కింద, కేఎస్ పీపీ భారతదేశం నుంచి పాలన విధానాలు, ప్రపంచ ఉత్తమ అభ్యాసాలను మిళితం చేసే భారతదేశ కేంద్రీకృత కేస్ స్టడీస్, నిజ-సమయ విధాన అనుకరణలతో (రియల్ టైమ్ పాలసీ సిమ్యులేషన్) సహా వాటికి అనుగుణమైన అభ్యాస వనరులను అందిస్తుంది. ప్రవర్తనా నైపుణ్యాల శిక్షణతో పాటు నైతిక నిర్ణయాధికారం, నాయకత్వం, డిజిటల్ పాలనతో పాటు యోగ్యత - ఆధారిత మాడ్యూల్స్ పై దృష్టి సారిస్తూ అధునాతన శిక్షణా కార్యక్రమాలను అభివృద్ధి చేస్తుంది. సమగ్ర అవసరాల విశ్లేషణలను కూడా కేఎస్ పీపీ నిర్వహించడంతో పాటు, ప్రభుత్వ పనితీరు లక్ష్యాలతో శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి పాత్ర-ఆధారిత యోగ్యత పటాలు, అంతరాల విశ్లేషణ సాధనాలను కూడా సృష్టిస్తుంది. చొరవ యొక్క ప్రభావాన్ని అంచనా వేయడానికి, విధాన ఆవిష్కరణ ప్రయోగాలను చేయడానికి, డేటా ఆధారిత అంతర్దృష్టులను రూపొందించడానికి ఈ సహకారం, శిక్షణకు ముందు, ఆ తరువాత అంచనాలను కలిగి ఉంటుంది. అంతేకాక, ప్రభుత్వ అధికారుల కోసం ఆన్ లైన్, హైబ్రిడ్ కోర్సులను రూపొందించడానికి, దాని డిజిటల్ మౌలిక సదుపాయాల రూపకల్పనలను కేఎస్ పీపీ చేస్తుంది. అందుబాటులోని, ప్రభావవంతమైన అభ్యాస పరిష్కారాలను కూడా నిర్ధారిస్తుంది. కేఎస్ పీపీ, సీబీసీ మధ్య ఈ భాగస్వామ్యం. కేంద్ర ప్రభుత్వ పాలనలో విప్లవాత్మక మార్పులకు, భారతదేశ పౌర సేవల సామర్థ్యాన్ని పెంపొందించడానికి భాగస్వామ్య నిబద్ధతకు ప్రతీక. పబ్లిక్ పాలసీ ఎడ్యుకేషన్ లో కేఎస్ పీపీ యొక్క నైపుణ్యాన్ని, సామర్థ్య నిర్మాణానికి బలమైన విధానాలు రూపొందించడానికి సీబీసీ మిషన్ ను ఉపయోగించడం ద్వారా సహకారం, ప్రభావవంతమైన, స్థిరమైన ఫలితాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.




# సాగర్ కాంప్లెక్స్ రామాలయంలో కౌలె అభిషేక్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పడి పూజ

### ఆధ్యాత్మిక చింతనతో ఆయురారోగ్యాలు, మానసిక ధృఢత్వం

### అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సాగర్ కాంప్లెక్స్ కాలనీలోని రామాలయం మందిరంలో కౌలె అభిషేక్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. సుదర్శన్ గురు స్వామి నేతృత్వంలో జరిగిన ఈ పూజా కార్యక్రమానికి అయ్యప్ప స్వాములతో పాటు అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం హాజరై అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మంచి సమాజ నిర్మాణం సాగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక చింతనతో ఆయురారోగ్యాలతో పాటు మానసిక, శారీరక ధృఢత్వం చేకూరుతుందన్నారు. పూజా కార్యక్రమంలో స్వాములు జి. సాయి, రాహుల్, సంతోష్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, ఎం. రవి, మనోజ్, నవీన్, సురేష్, భానుచందర్, భార్గవ, సాయి, హేమంత్, మహేష్, రవి. నర్సింహులు, శ్రీను, అఖిల భారత విశ్వకర్మ మహాసభ సలహదారులు బొడ్డుపల్లి మాధవచారి తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మి దేవి అమ్మవారి ప్రధాన ద్వారం తలుపులకు వెండి తొడుగు దాతలు యలమంచిలి రాధాకృష్ణ, ఝాన్సీ లక్ష్మి గురువారం రోజు 30 కిలోల వెండి బిస్కెట్లను స్వామివారి ఆలయంలో కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సమక్షంలో ఆలయ పండితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పగుడల బాబురావు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ నాయినేని చిన్న తులసీరావు , సతీష్ రావు పాటు పలువురు కమిటీ సభ్యులు, ఆలయ పండితులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి బొల్లేపల్లి సీతారామరాజు గురువారం చేవెళ్ల పార్లమెంటు కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శుభాకాంక్షలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా శేరిలింగమపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని గురువారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృ్రద్ధి పనులపై,పలు సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కి వివరించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ శంకర్ నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవే లక్ష్యంగా..శ్రీ హరిహర సేవాసమితి స్థాపన : తూండ్ల కృష్ణమూర్తి శర్మ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సేవాభావంతో, సామాజిక అంశాలపై చైతన్యం చేస్తూ పేదలకు అండగా నిలిచేందుకు శ్రీ హరిహర సేవాసమితిని స్థాపించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు తూండ్ల కృ్రష్ణమూర్తి శర్మ పేర్కొన్నారు. గురువారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన క్యాలెండర్ ను కూకట్ పల్లిలోని శ్రీ హరి హర సేవా సమితి కార్యాలయంలో శ్రీ హరిహర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తూండ్ల కృ్రష్ణ మూర్తి శర్మ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలకు తమ వంతు సేవ చేయాలని లక్ష్యంతో గత 25 సంవత్సరాల క్రితం శ్రీ హరిహర సేవాసమితి స్థాపించి ఎందరో నిరుపేదలకు తమ వంతు సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు మద్రు నర్సింగ రావు, ప్రధాన కార్యదర్శి దొంతినేని వెంగళ్ రావు, ఆర్థిక కార్యదర్శి తూండ్ల వెంకటరమణ శర్మ, కార్యదర్శి, దండె ప్రభు, తూండ్ల వశిష్ట, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సతీష్ అరోరాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వలవల నాయుడు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, నూతన సంవత్సరం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా కు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వలవల నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పాతూరు గోపి, కిరణ్ , ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేకానందను సన్మానించిన మెట్రో సాధన సమితి సభ్యులు



కొంపల్లి మేజర్ న్యూస్ : మేడ్చల్ కు మెట్రో సాధనలో మీ కృ్రషి విశేషమని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మెట్రో సాధన సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి మేడ్చల్ ప్రాంతానికి మెట్రో సాధనలో కీలకంగా వ్యవహరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ శరవేగంగా అభివృ్రద్ధి చెందుతున్న ఉత్తర తెలంగాణ ప్రాంతానికి కీలకమైన కుత్బుల్లాపూర్ ప్రాంతం నుండి నిత్యం నగరానికి లక్షలాదిమంది ప్రయాణిస్తుంటారని, ప్రజల మనోభావాలను ప్రభుత్వానికి గుర్తుచేసి మెట్రోను సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ ప్రెసిడెంట్ వుప్పాల భాస్కర్, నాయకులు కుంట సిద్ధిరాములు, మెట్రో సాధన సమితి కమిటీ సభ్యులు సంపత్ రెడ్డి, జార్జ్, మహేందర్ రెడ్డి, గోరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, వుప్పాల నాగరాజు, అనిల్ సామినేని, గిరిధర్, మోహన్ రెడ్డి, చిరంజీవి, సురేష్, భూపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా తెలుగు తల్లి !



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః మా తెలుగు తల్లికి మల్లెపూదండ, శ్రీకృష్ణపారిజాతము కూచిపూడి నృత్యనాటకను ప్రదర్శించారు ప్రఖ్యాత నృత్యకళాకారిణి డా.సురభిలక్ష్మీశారద,ఆమె శిష్యబృందం. ఈ కార్యక్రమం మా తెలుగుత ల్లి వార్షిక మహోత్సవంలో తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రదర్శించారు. ఇందిరాబెల్దె కార్యదర్శి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## వనస్థలిపురం డివిజన్ కాలనీలలో సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయించండి

### జోనల్ కమీషనర్‌కు విన్నవించిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃజిహెచ్ఎమ్సి ఈస్ట్ జోన్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పలు సమస్యలు నెలకొన్నయని, ముఖ్యంగా రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయని నూతన రోడ్లు మంజూరుకు కృషి చేయాలని, పలు పార్కుల్లో నెలకొన్న సమస్య లను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. పలు కాలనీలలో వీధి దీపాల సమస్య ఉందని, కాలనీల వాసుల అవసరాల మేరకు వ్యాయామం చేసు కోవడానికి ఓపెన్‌జిమ్‌లను ఏర్పాటు చేయించాలని కోరారు. స్పందించిన జోనల్ కమీషనర్ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు కార్పోరేటర్ తెలిపారు.

## నూతనోత్సాహంతో అనుకున్న లక్ష్యాలను సాధించాలి : కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈ కొత్త సంవత్సరం అందరికీ ఆరోగ్యం, ఆనందం, విజయాలతో నిండి ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, నూతనోత్సాహంతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబీర్ అలీ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సుకుతా రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కె ఎస్ ఆర్ శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## సరికొత్త లక్ష్యాలతో అన్నింట్లో విజయం సాధించాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : కొత్త సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలతో అన్నింట్లో విజయం సాధించాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి కోరుకుతూ ప్రజలకు కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సీపీఐ పార్టీ నాయకులు ఏసురత్నం, రాములు, ఓబీసీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు , కొండా మహేష్, యువరాజ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి

### వెల్లువెత్తిన నూతన సంవత్సర శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో హఫీజ్పేట్ డివిజన్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, కొండాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు చాంద్ పాషా,తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు , విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు.

# ఎంపి ఈటలకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శుభాకాంక్షలు

## బిఎన్‌రెడ్డినగర్ కాలనీలలో సిసి కెమెరాల ఏర్పాటుకు నిధుల మంజూరు కోరుతు వినతి

## సానుకూలంగా స్పందించిన ఎంపి ఈటల రాజేందర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌ను షామీర్‌పేటలోని వారి నివాసంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈటెలను శాలువాతో సత్కరించిన అనంతరం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సిసి కెమెరాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించాలని కోరుతు వినతి పత్రం సమర్పించారు. స్పందించిన ఎంపి ఈటెల అతి తొందరలోనే డివిజన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జాతీయ ఉద్యానవనం శాఖ డైరెక్టర్ వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శంకరయ్యగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి శరత్‌కుమార్, డివిజన్ పార్టీ ఉపాద్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, బిజెవైఎం అర్బన్ జిల్లా సెక్రటరీ పవన్‌రెడ్డి, నాయకులు కిషోర్‌కుమార్, శ్రీపురం కాలనీ ఫేస్ – 2 అధ్యక్షులు కాల్వ శ్రీధర్‌రెడ్డి, చిగురింత సికిందర్‌రెడ్డి, మెండు పురుషోత్తమ్‌రెడ్డి, గోలి ప్రభాకర్‌రెడ్డి, గోలి సంజీవరెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరి జీవితాల్లో వెలుగు నింపాలి : కె.యం.ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగుల నింపాలని, ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ఆకాంక్షించారు. గురువారం నూతన సంవత్సర సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాబు మియా, మాద రమేష్, లక్ష్మణ్, ఉల్ఫీ వెంకటేష్, ఎల్లమొల్ల సుధాకర్ గౌడ్, జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఊరెడి మల్లికార్జున్,అంజి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రమ్య, 129 డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అమ్మాజీ, మాజీ వార్డ్ సభ్యురాలు సరస్వతి, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దేవ



కరుణ, ఉంద్రు శాంత, శోభారాణి, కుత్బుల్లాపూర్ సర్కిల్ – 25 ఎస్.ఎఫ్.ఏలు. తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సృజనాత్మక నిర్ణయం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి సృజనాత్మక నిర్ణయంతో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెట్రో కారిడార్ల పొడిగింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, ప్రభుత్వ తాజా నిర్ణయంతో హైదరాబాద్ ఉత్తర భాగంలో మెట్రో రైల్ కల నెరవేరబోతున్నదని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ నగరానికి అనుసంధానిస్తూ రెండు కీలక మెట్రో కారిడార్లు నిర్మించడం పట్ల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చాలా తోడ్పడుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మెట్రో రైల్ ఫేస్–2 బీలో భాగంగా ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్ బండ్, బోయిన్ పల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్ల పోచంపల్లి, కండ్లకోయా, ఓఆర్ఆర్ మీదిగా 23 కిలోమీటర్ల వరకు అదే విధంగా జెబియస్ నుండి షామీర్పేట్ వరకు 22 కిలోమీటర్ల వరకు నిర్మాణం పొడగించే ప్రతిపాధనపై సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మెరుగైన కనెక్టివిటీని కోరుకునే నివాసితులకు ఈ పొడిగింపు కల సాకారమైందన్నారు. గత ప్రభుత్వంతో ఈ అంశాన్ని ఎన్నిసార్లు లేవనెత్తినా పట్టించుకోలేదన్నారు. ఈ ప్రాంతాలకు మెట్రో సేవలను విస్తరిస్తున్నందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి

# అభినందనీయం

## వంశీ ముదిరాజ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ, కృషి తోనే ఉత్తర హైదరాబాద్ కు మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు లైన్ క్లియర్ అయిందని బీఆర్ఎస్ సీనియర్ నేత వంశీ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డిసెంబర్ 20 వ తేదీ జరిగిన తెలంగాణ శాసనసభ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ సమస్య పై తన గళం విప్పి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, శాసనసభ దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. అంతేగాకుం డా ఈ



సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, దక్షిణ మధ్యరైల్వే ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం సమర్పించిన విషయం అందరికి తెలిసిందే నన్నారు. ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డి కృషి ఫలితంగానే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అధికారులను ఆదేశించారని'వంశీ' తెలిపారు. దీంతో ప్యారడైజ్ నుంచి మేడ్చల్, అల్వాల్, శామీర్ పేట వరకూ మెట్రో రైలు ప్రాజెక్ట్ కు మోక్షం లభించనుందని హర్షం వ్యక్తం చేశారు. మెట్రో రైలు ప్రయాణికుల ఇబ్బందులను శాసనసభ దృష్టికి తీసుకుని వెళ్ళిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి, దీనికి సానుకూలంగా స్పందించి ఉత్తర హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా వంశీ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 2025 సంవత్సరంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఆకాంక్షించారు. మంచి ఆశయాలను కలిగి, వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని ప్రజలకు అయన పిలువునిచ్చారు గురువారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని ఎన్ఎంసి మునిసిపల్ సిబ్బంది సాయి, హరి కృష్ణ, రమేష్, అరుణ్, వెంకట్, నంద కిషోర్, శివ, రాహుల్, రవి, నాయకులు మంజునాథ్, దశరథ్,యువ నాయకులు ఆనంద్ రెడ్డి, అభిమానులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## హరిహర సేవా సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శ్రీ హరిహర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తూండ్ల కృష్ణ మూర్తి శర్మ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన క్యాలెండర్ ను కూకట్ పల్లిలోని శ్రీ హరి హర సేవా సమితి కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు తూండ్ల కృష్ణమూర్తి శర్మ మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలకు తమ వంతు సేవ చేయాలని లక్ష్యంతో గత 25 సంవత్సరాల క్రితం శ్రీ హరిహర సేవాసమితి స్థాపించి ఎందరో నిరుపేదలకు తమ వంతు సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు మద్రు నర్సింగ రావు, ప్రధాన కార్యదర్శి దొంతినేని వెంగళ్ రావు, ఆర్థిక కార్యదర్శి తూండ్ల వెంకటరమణ శర్మ, కార్యదర్శి, దండె ప్రభు, తూండ్ల వశిష్ట, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో విజయం దిశగా అడుగులు వేద్దాం : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : భవిష్యత్తులో విజయం దిశగా అడుగులు వేద్దామని నర్సారెడ్డి భూపతిరెడ్డి ప్రజలకు పిలువునిస్తూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు డివిజన్ పరిధిలోని విజయ నగర్ కాలనీకి చెందిన సీనియర్ మహిళా నాయకురాలు లక్ష్మి మనవరాలు సారీ ఫంక్షన్ లో మాజీ కార్పొరేటర్ రంగరావుతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు సీనియర్ నాయకులు రాములు గౌడ్, సాయి గౌడ్, బలస్వామి, రాంరజ్ కృష్ణ, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సివరేజ్ పైప్‌లైన్ పనులు ప్రారంభం



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో నెలకొంటున్న మౌలిక వసతుల సమస్యలపై శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ సీఎన్.రెడ్డి తెలిపారు. వినాయక్‌నగర్ బస్తీలో 9 లక్షల 40 వెయిల రూపాయలతో చేపట్టనున్న సివరేజ్ పైప్‌లైన్ పనులను సీఎన్.రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లీకేజిల ద్వార రోడ్లపై మురుగు నీరు పారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి, మరమత్తులు చేసినా ఫలితం లేకపోవడంతో ఆఆ బస్తీలలో కొత్త పైప్‌లైన్ ఏర్పాటుకు కృషి చేస్తునట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం అందరికీ మంచిగా ఉండాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీ మౌలాలి డివిజన్ కు చెందిన నాయకులు బుధవారం సాయంత్రం మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని తన కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పరస్పరం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...ఈ నూతన సంవ త్సరం ప్రతి ఒక్కరికి అన్నింటా అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. డివిజన్ పరిధిలో నాయకు లు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, అధికారుల సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలులో ఘోరంగా విఫలమైనందున కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందన్నారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికలలో గ్రేటర్ పై మరో మారు బీఆర్ఎస్ జెండా ఎగరటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటి నుంచే పార్టీ నాయకులు, ఆశావహులు ప్రజలలో ఉండా లని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు మోనార్ భాగ్యానంద్, ఇబ్రహీం, అమీనుద్దీన్, ఆదినారా యణ ముదిరాజ్, ఉష్రశ్రీ, రాణి, జోగు శ్రీనివా స్, గౌలీకర్ శైలేంధర్,సంతోష్ నాయుడు, సంతోష్ గుప్తా, బుద్ధి నర్సింగ రావు, గౌలీకర్ దినేష్, గణేష్, నవాబ్, కాశీనాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌ను రైస్ బౌల్ ఇండియాగా చేసే లక్ష్యంగా... రైతు సమ్మాన్ నిధి సంవత్సరానికి పదివేలకు పెంపు

### పేద రైతును రాజును చేయాలానే మోడీ సంకల్పం హర్షణీయం ఆల్వాల్ బిజెపి నాయకులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : అల్వాల్ సర్కిల్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మన ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బుధవారం నాయకులు పాలాభిషేకం చేశారు..ఈ కార్యక్రమంలో సర్కిల్ బీజేపీ నాయకులు మాట్లాడుతూ భారత దేశంన్ని " రైస్ బౌల్ ఆఫ్ ఇండియా " చేయాలని నిజమైన పేద రైతే రాజు గా చేయాలనే సంకల్పంతో భారత దేశంలోని పేద రైతులకు పెద్దన్నగా మన ప్రధాని నరేంద్ర మోడీ రైతులగుండెల్లో నిలిచిపోతారని అన్నారు.

పేద రైతులకు పెట్టుబడి సాయంగా మన ప్రధాని 2019 సం ప్రారంభించిన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీం ద్వారా సంవత్సరానికి రూ"6000 ఇస్తూ రైతులకు అండగానిలిచిన విషయం తెలిసిందే, నేటి నుండి "ప్రధాన మంత్రి కిసాన్ సమ్మన్ నిధి స్కీం ద్వారా రూ"10000/"లను సంవత్సరానికి రెండు విడుతలు అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల యావత్ భారత దేశం లో ఉన్న రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీం ద్వారా ప్రస్తుతం ఇస్తున్న రూ:6000/ అదనంగా మరో రూ"4000 పెంచినందుకు సంవత్సరాన్ని కేంద్ర ప్రభుత్వంపై రూ"65500 కోట్ల భారం అదనంగా పడుతున్నప్పటికీ దేశంలో పేద రైతు కుటుంబంలో వెలుగులు నింపపాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

అలాగే భారత దేశంలోని పేద రైతు పంటకు వాతావరణ మార్పులు వలన లేదా అకాల వర్షాల పాటు ఏదైనా ప్రకృతివిపత్తుల వలన పంట నష్టంకు వాటిల్లినపుడు పంటలను జియో ట్యాగింగ్ ద్వార కొత్తగా ఫౌండ్ ఫర్ ఇన్నోవేషన్ టెక్నాలజీ స్కీం ద్వారా నేరుగా రైతే అకౌంట్ విపత్తు నిధి అందించాలని రూ"850కోట్ల కేటాయించెందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.లిలిరైతు పంట సాగు అవసరమైన యూరియా %ఒ%ది. ఏ. పి. రసాయనిక ఎరువులపై మరింత తక్కువ ధరకే ఎరువలను అందించాలని రైతు మరింత తక్కువ పెట్టుబడి సాయంగా సబ్సిడీ పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. మరో మారు 2,కోట్ల పేద కుటుంబలకు ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రతిపదించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ ని పేద రైతుల గుండెల్లో రైతుల పక్షపాతీగా నిలిచిపోవడమే కాక చరిత్ర పుటల్లో నిలిచిపోటారని కితాబు నిచ్చారు.రైతుల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ నేడు అల్వాల్ సర్కిల్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో - కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్, మూడు డివిజన్ల అధ్యక్షులు అజయ్ రెడ్డి,కార్తీక్ గౌడ్,రవి కిరణ్, సీనియర్ నాయకుడు శేఖర్,సంతోష్ గౌడ్,మాచర్ల శ్రీనివాస్,ఉదయ్ ప్రకాష్,బన్సల్ ,చింతల మాణిక్య రెడ్డి,మహిళా నాయకురాలు సుజాత,డివిజన్ నాయకులు తూప్రాన్ లక్ష్మణ్, కార్తీక్,చంద్రకాంత్, నాగి,రామ్ సింగ్ రవి శంకర్, రవి,రాజు,రాకేష్, భారత్,అజయ్, రాజు,ముఖేష్,చరణ్,పాటు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరంలో ప్రాణ స్నేహితుల కలయిక, శుభాకాంక్షలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన నివాసంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బాల్యమిత్రుడు రామన్ గౌడ్ ను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆలింగనం చేసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్ ను అభివృద్ధి చేసుకొని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కు కంచుకోటగా మార్చాలని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ పనితీరు, ప్రజలకు అందుతున్న పథకాలు, పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న సానుకూలతలపై ముగ్గురు చర్చించారు. నూతన ఏడాది నుంచి పార్టీ నాయకులు ప్రజల్లోకి మరింతగా చొచ్చుకొని పోవాలని సూచించినట్లు ఆయన తెలిపారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: శ్రీ సాయిబాబా సమేత బాల ఆంజనేయ స్వామి టెంపుల్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టెంపుల్ చైర్మన్ నాలుగూరి సాయిబాబా ఈ కార్యక్రమంలో స్థానికులు కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## మేధావుల పేరుతో కొంత మంది మాలలు వర్గీకరణకు మద్దత్తు ఇవ్వడం సిగ్గుచేటు. పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్/ మేజర్ న్యూస్ : కుట్ర పూరతంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన, ఏక సభ్య కమిషన్ చెల్లదని మాల మహానాడు. జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ స్పష్టం చేశారు. వర్గీకరణ ఆర్టికల్ 341ను సవరించి ఎస్సి వర్గీకరణ చేస్తే తమకు ఏమీ ఇబ్బంది లేదు అని మాట్లాడటం చాలా సిగ్గు చేటు. ఎస్సి ల వర్గీకరణ ఏవిధంగా జరిగినా అది మొత్తం ఎస్సి కులాల ఉనికి కోల్పోయి రిజర్వేషన్ పద్ధతి ని గంప గుత్తగా ఎత్తేస్తారని తెలిసి కొంతమంది ఎదిగిన మాల మేధావులు గా చెలామణి అవుతున్న మాల కుల ద్రోహులు మాట్లాడటం బాధాకరమని అయన విమర్శించారు. నేటికీ గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసే ప్రాంతాల్లో అత్యంత విలువైన రాజకీయాల్లో సైతం, అంటరాని తనం రాజ్యమేలుతుంటే ఏ విధంగా ఎస్సి వర్గీకరణ ను తమకు తోచిన విధంగా ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఇది మాదిగ మేధావి సోదరులకే గాక అన్ని అగ్రకుల రాజకీయ పార్టీలకు ఆయుధం గా మారిందనీగుర్తు చేసారు. మనుషులను మనువు 6457కులాలుగా వర్గీకరణ చేస్తే, బాబాసాహెబ్అందరినీ కలుపుతూ, అంటరాని తనం కారణం తో సామజిక వెలివెత లాంటి అమానవీయ అంశాలు దృష్టిలో ఉంచుకొని ఒక్కో రాష్ట్రము లో ఒక్కో కులం అంటరాని కులాల జాబితాలో ప్రవేశ పెట్టారని పబ్బతి మరో మారు గుర్తు చేశారు. అందుకే కాశ్మీర్ లో ఒక సంఖ్య, కన్యాకుమారి లో ఒక సంఖ్య ఎస్సి ల జాబితా ఉంటుందన్నారు. ఇవి తెలిసి కూడా కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన కొంతమంది తమ రాజకీయ, ఇతర పదవులు ఆశించి ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన వ్యాసాలు మీడియా ముందు వారి విశ్లేషణ సరైంది కాదని, వెంటనే తమ వ్యాఖ్యలు వెనక్కి తీసుకో వాలని మాల మహానాడు డిమాండ్ చేస్తున్నదన్నారు..

## మహమూద్ గూడలో పరిమితులు మించి నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతా ఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసిన ప్రభుత్వ అనుమతులను పక్కన పెట్టి ఇష్టానుసారంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. మహ మూద్ గూడా లోని రెడ్ క్రాస్ ప్రభుత్వ దవాఖాన ఎదురుగా పరిమితులు ఒక లాగా నిర్మాణం మరోలాగా నిర్మిస్తున్నారని స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు స్థానికులు గురువారం ఫిర్యాదు చేసారు.

# రోగికి పునరుజ్జీవం... కేర్ ఆస్పత్రి వైద్యుల ఘనత



హైదరాబాద్, మేజర్ న్యూస్: పలుమార్లు గుండెపోటుకు గురై ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చేరిన వృ్ద్ధురాలైన మహిళా రోగి (68)కి కేర్ ఆస్పత్రి వైద్యులు పునరుజ్జీవం పోశారు. అతి బలహీనంగా ఉన్న గుండె పని తీరును సరి చేయడంతో పాటు అవసరమైన అధునాతన వైద్య చికిత్స అందించడం ద్వారా రోగిప్రాణాలను నిలబెట్టారు. బహుళ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నగరానికి చెందిన మహిళ రోగి, నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతూ ఒక్కసారిగా తీవ్రమైన హృదయ్రోగానికి గురయ్యారు. దీంతో ఆమె కుటుంబీకులు మెరుగైన వైద్య చికిత్స కోసం రోగిని బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో కేర్ ఆస్పత్రి వైద్యులు డా. వి. సూర్యప్రకాశరావు వారి వైద్య బృఎందం రోగి గుండె పనితీరును పరీక్షించారు. వైద్య పరీక్షల ద్వారా ఆరోగ్య స్థితిని అంచనా వేశారు. రోగి గుండె కేవలం 25% మాత్రమే రక్తాన్ని సరఫరా చేస్తుందని గుర్తించారు. అంతేగాక ప్రాణాంతక అరిథ్మియా వల్ల వెంట్రిక్యులర్ టాకి కార్డియా (వీటీ), వెంట్రిక్యులర్ ఫైబ్రిలేషన్ (బిఎఫ్) ఇబ్బందులతో రోగి ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గుర్తించారు. బహుళ అనారోగ్య సమస్యలు, గుండెపోటు, మధుమేహానికి సంబంధించిన కార్డియోమయోపతి వంటి కారణాలతో ఈ దుస్థితి నెలకొని ఉండొచ్చని అంచనా వేశారు. ఈ క్రమంలో వైద్యులు రోగికి వైద్య చికిత్స ప్రారంభించారు. రోగి ఆరోగ్య పరిస్థితిని స్థిరీకరించడానికి తొలుత రోగిని ఇంట్రా- అయోర్టిక్ బెలూన్ పంపు (ఐఏబిపి) పరికరంలో.. వెంటిలేటర్ సాయంతో ఉంచారు. అయినప్పటికీ ఆమె హృఎదయ స్పందనలు అసాధారణంగానే కొనసాగింది.దీంతో క్రమ రహిత హృఎదయ స్పందనలను క్రమబద్ధం చేసేందుకు 'స్టెలేట్ గ్యాంగ్లియన్ బ్లాక్' వైద్య చికిత్సను అందించారు. కేర్ ఆస్పత్రి క్లినికల్ డైరెక్టర్, కార్డియాలజీ విభాగాధిపతి డా. వి. సూర్య ప్రకాశరావు ఈ క్రమంలో పలుమార్లు కార్డియోఎ ెర్షన్, అధునాతన ఫార్మాకోథెరపీ అందించడం ద్వారా రోగి ఆరోగ్య స్థితిని సాధారణ స్థాయికి తెచ్చారు. ఆరోగ్యం మెరుగైన తర్వాత రోగికి 'స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ కార్డియాక్ రీ సింక్రోనైజేషన్ థెరపీ డిఫిబ్రిలేటర్' (సి ఆర్ టి- డి) అమర్చారు. ఈ అధునాతన పరికరం ఆమె హృఎదయ స్పందన నియంత్రించడంలో సహాయ పడటమే గాక గుండె నుంచి రక్త సరఫరా పనితీరును మెరుగుపర చడం లో సైతం సాయం అందిస్తుంది. తదనుగుణంగా రోగి ఆరోగ్య స్థితి సాధారణ స్థాయికి చేరింది. ఈ సందర్భంగా కేర్ ఆస్పత్రి క్లినికల్ డైరెక్టర్, కార్డియాలజీ విభాగాధిపతి డా.వి. సూర్య ప్రకాశ రావు మాట్లాడు తూ,రోగి గుండె స్థితిని స్థిరీకరిం చడంలో, ఆమె కోలుకునేలా చేయడంలో ఆసుపత్రికి చెందిన వివిధ విభాగాల వైద్య బృఎందం సమన్వయంతో కృఎషి చేసిందని చెప్పారు. సంక్లిష్టమైన, ప్రాణాలను రక్షించే గుండె సంరక్షణ ను అందించడంలో కేర్ ఆస్పత్రి నిబద్ధతకు ఈ కేసు ఒక ఉదాహరణ అని తెలిపారు. కేర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. అజిత్ సింగ్, జోనల్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి బిజు నాయర్ మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలోని రోగికి విజయవంతంగా వైద్య చికిత్స అందించడంలో వైద్యుల నైపుణ్యం ఉందన్నారు. రోగికి వైద్య సేవలు అందించిన వైద్య బృఎందంలో డా. వి.సూర్య ప్రకాశరావు,డా. ఎస్. రాహుల్ అగర్వాల్, డా. టీవీఎస్ గోపాల్, డా. ఎస్ వి కే రామకృఎష్ణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఈ కొత్త సంవత్సరం మీ జీవితంలో కొత్త శుభాలు తీసుకు రావాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈ కొత్త సంవత్సరం మీ జీవితంలో కొత్త శుభాలు తీసుకు రావాలని, ఈ సంవత్సరం మొత్తం మీరు సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. గురువారం కొంపల్లి కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానందని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కలిసి శాలువాతో సత్కరించి, పూల పూల మొక్కను బహుకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్య సాధనకు ప్రయత్న లోపం లేకుండా కృఎషి చేస్తే విజయం తప్పదని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవితాన్ని సాగించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ఆనంద్ రెడ్డి, నాయకులు శ్రీకర్ గుప్త, వైయస్, యువకులు రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నేలపాటి రామారావు శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఉదయం జూబ్లిహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో వారిని కలిసిన నేలపాటి ముఖ్యమంత్రిని శాలువాతో సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల కిచ్చిన వాగ్దానం మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విశ్వసనీయతో ఉన్నారని ఈ సందర్భంగా నేలపాటి రామారావు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## 2025 సంవత్సరంలో రెట్టింపు విజయాలను అందుకోవాలి : శంభీపూర్ క్రిష్ణ

దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రతీ ఒక్కరి జీవితంలో వెలుగులు నింపే ప్రత్యేకమైన సంవత్సరంగా ఈ నూతన సంవత్సరం మారాలని, గడిచినా సంవత్సరం కంటే 2025 సంవత్సరంలో రెట్టింపు విజయాలను, అనుకూలతలను, సుఖ సంతోషాలను ప్రతి ఒక్కరు పొందాలని కోరుతూ.. శంభీపూర్ క్రిష్ణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కలిసి ఆంగ్ల నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నూతన ఆంగ్లనామ సంవత్సరంలో ప్రజలంతా నూతన ఉత్తేజంతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు. అనంతరం దుండిగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా పులే బొకె ఇచ్చి



శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం పల్లవి కిడ్స్ ప్లే స్కూల్ వారి నూతన క్యాలెండర్లను వారు ఆవిష్కరించారు.

## క్రమశిక్షణతోనే విజయాలు సాధ్యం : ఉపేందర్‌రెడ్డి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : క్రమశిక్షణతో విజయాలు సాధ్యమవుతాయని లైబ్రరీ ఉద్యోగులు గ్రంథాలయ సంస్థను ప్రగతిపథంలోకి తీసుకెళ్ళాలని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి అన్నారు. సిటీసెంట్రల్ లైబ్రరీలో నూతన సంవత్సరం సందర్భంగా ఛైర్మెన్‌ను ఉద్యోగులు ఆత్మీయంగా సత్కరించారు.సీఎం రేవంత్‌రెడ్డితో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని,ఉద్యోగుల సమస్యలను తనకు తెలిపితే వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు.కార్యదర్శి పి.పద్మజ,ఉద్యోగులు అయోధ్య, సుకేశ్ వరప్రసాద్, మహేందర్, మెరుగు నరేందర్, ఎల్.చంద్రకళ, ఎం.సుబ్బలక్ష్మి, ప్రతిభారెడ్డి, సుబ్బలక్ష్మి, అవినాశ్‌శాస్త్రి, రాంమోహన్, వెంకటేశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్ యాదవ్,ఉమా,మహేశ్వరి ,యాదమ్మ, మహేశ్‌గౌడ్, ప్రవల్లిక,అనిల్,రాజేశ్,కవిత,జానకి రాములు, విజయలక్ష్మి, ప్రశాంతి, శుక్లా..గ్రంథాలయ రెగ్యులర్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఛైర్మెన్‌ను సత్కరించారు. ఛైర్మెన్ పుట్టినరోజుకూడా కావడంతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

### నూతన సంవత్సరంలో సామాజిక సేవలు విస్తృతం కావాలి
### మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరం 2025లో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆ దిశగా ఆ భగవంతుడు ఆశీస్సులు అందజేయాలని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు, సామాజిక సేవకులు చేపూరి శంకర్ ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం కావాలని, సమాజంలోని అనాధలు, పేదలను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు, మానవతా మూర్తులు, సామాజిక సేవకులు మరింత మరింత ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా చేపూరి శంకర్ ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## గుత్తా సుఖేందర్‌రెడ్డికి సంరెడ్డి భుజంగరెడ్డి శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అద్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్‌కు పుష్పగుచ్చాలు అందజేసిన సంరెడ్డి శాలువాతో సత్కరించారు.

# సమస్యల వలయంలో డాక్టర్స్ కాలనీ

- నిత్యం డ్రైనేజీ సమస్య తో దుర్గంధం వెదజల్లుతున్న రహదారులు
- ఏకైక రహదారిలో ప్రతిరోజు ట్రాఫిక్ సమస్య
- సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా-కిచెన్నాగారి లక్ష్మారెడ్డి





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తానని మహేశ్వరం నియోజకవర్గం టీ పిసిసిఐ సభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలిపారు. డాక్టర్స్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, యువజన నాయకుడు స్వరూప్ రాజ్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. డాక్టర్స్ కాలనీ, జింకలాభావి కాలనీ, వికాస్ నగర్, క్రాంతి నగర్, సాయి కృష్ణ నగర్, నరసింహపురి కాలనీ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ఆయన చేతుల మీదుగా చీరలను అందించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఒక్క లంక శ్రీనివాస్ మాట్లాడుతూ మా కాలనీకి వింత సమస్య ఎదురైందని, ఎమ్మెల్యే టిఆర్ఎస్, కార్పొరేటర్ బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వం కావడం వల్ల సమస్యల పరిష్కారంలో కొంత జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆరు కాలనీలా సంక్షేమ సంఘం నాయకులు నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన కిచెన్నాగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళా బిల్డింగ్ పండగ తరువాత శంకుస్థాపన ముహూర్తం పెడదామని, లక్ష్మి వైట్ హౌస్ దగ్గర ప్రధాన రహదారి పై నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు సంబంధిత ట్రాఫిక్ పోలీస్ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. మునిసిపల్ వాటర్ డ్రైనేజీ సమస్యలు మీ కాలనీ లోనే అధికారులను పిలిచి సమావేశం నిర్వహించి పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దీప భాస్కర్ రెడ్డి టీపీసీసీ నాయకులు, మాజీ కార్పొరేటర్ అనిత దయాకర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు లింగారెడ్డి, జెగిని రామమూర్తి వన్నాడి శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి, మాజీ మార్కెటింగ్ చైర్ మెన్ బోయిన మహేందర్ యాదవ్ ,సరూర్నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయిన శంకర్ యాదవ్ ,గోవర్ధన్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్,

కాలనీ వాసులు దయాకర్, ఆంజనేయులు, నరేష్, సూర్యనారాయణ, ఆచార్యులు, కృష్ణమూర్తి ,

డాక్టర్స్ కాలనీ మహిళా మండలి అధ్యక్షులు మమతా, ప్రధాన కార్యదర్శి సరితా కోశాధికారి నిత్య, సంధ్య, వాణి,రమ,రాధికా, రేణుక, శ్రీలక్ష్మి సౌమ్య, ప్రశాంతి, కాంగ్రెస్ నాయకులు ధనరాజ్, గులషన్, చిక్కుల శివ ప్రసాద్ తదితరులు పాలుగోన్నారు.

# 4, 5 తేదీల్లో మహావీర్ ఇంటర్నేషనల్ అపెక్స్ స్వర్ణోత్సవాలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహావీర్ ఇంటర్నేషనల్ అపెక్స్ స్వర్ణోత్సవాలు "స్వర్ణోదయ" పేరుతో ఈ నెల 4, 5 తేదీల్లో శంషాబాద్ సిటాడెల్ కన్వెన్షన్ జరగనున్నాయని స్వర్ణోత్సవాల నిర్వహణ కమిటీ చీఫ్ కన్వీనర్లు శీల్ కుమార్ జైన్, అజయ్ జైన్ నహత చైర్మన్ వినోద్ సంచేటి వైస్ చైర్ పర్సన్ అర్చన నహత, కన్వీనర్ సీమ షీల్ కుమార్ జై న్ వెల్లడించారు. ఈ నెల 4న స్వర్ణోత్సవాలను తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభిస్తారు. అదే రోజు సాయంత్రం జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంఎల్ఏ పి. సంజీవ్ రెడ్డి పాల్గొననున్నారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ దేశోద్ధారకభవన్ లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. స్వర్ణోత్సవాలతో పాటు మహావీర్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ చాప్టర్ రజతోత్సవాలను కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 800 మంది ప్రతినిధులు పాల్గొంటారని వారు తెలిపారు. విద్య, ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ తదితర రంగాలలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మహావీర్ ఇంటర్నేషనల్ దేశంలో 350 కేంద్రాలు, 150 నగరాలు, పట్టణాలలో అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని వారు వివరించారు. ఇప్పటికే కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద మహావీర్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో రెండు ఆసుపత్రులను నిర్వహిస్తున్నామని, మహిళా సాధికారత కోసం పలు పథకాలను కొనసాగిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు స్వర్ణోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.

## వర్గీకరణపై, కమిషన్ నిర్ణయాన్ని తప్పు పడుతూ, స్టే కోసం హైకోర్టు గడప తొక్కిన మాల మహానాడు సుప్రీం కోర్ట్ న్యాయ వాది. వడ్లమూరి



హైదరాబాద్ / మేజర్ న్యూస్ :రాజ్యాంగ వ్యతిరేకమైన,ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ చైర్మన్ సిఫార్స్ పై స్టే ఇవ్వాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్. డాక్టర్. వి. ఎల్. రాజు హై కోర్ట్ లో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందనికేసును వాదిస్తున్న, సుప్రీం కోర్ట్ న్యాయవాది, వడ్లమూరి కృష్ణ స్వరూప్గురువారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాస్టలాడుతూ, కేంద్రం కనుసన్నల్లో ని చంద్రబాబు. పవన్ కళ్యాణ్. బీజేపీ ప్రభుత్వం, నియమించిన వర్గీకరణ ఏక సభ్య చైర్మన్ కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా.. ఐఏఎస్ ను నియమించడం రాజ్యాంగం నిబంధనలు ఆర్టికల్ 338 ( 9) కు విరుద్ధం అన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ ను సంప్రదించకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు పూనుకోవడం సరైంది కాదన్నారు. ఎస్సి వర్గీకరణ చేసే అధికారం కేంద్రం. రాష్ట్ర సర్కార్ లకు సైతం అధికారం లేదన్నారు.దీనికి ఆర్టికల్ 341 నిబంధనలు స్పష్ట%శీ% గా చెబుతు%శీ%దన్నారు. ఈ రిట్ పిటిషన్ లో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరుపున సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ. రాష్ట్ర డైరెక్టర్ లతో పాటు, ??ఏక సభ్య కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా ను సైతం ప్రతివాదు ల్లో పేర్కొనడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ వలన రాష్ట్ర%శీ% లోని 59 కులాలకు విద్యా. ఉద్యోగ రంగాల్లో తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయం %చీణూ% సర్కార్ చేస్తుందని తెలిపారు. %వీ=ూ% తో కుమ్మక్కు అయిన మనువాద పాలకులు దళితులను స్వతంత్ర%ూ% గా రాజ్యాధికారం లోనికి రానీయకుండా అడ్డుకోవడం కోసం సామాజిక. రాజకీయ కుట్రలు చేసారన్నారు. రాజ్యాంగం చట్ట బద్దత లేని ఏక సభ్య కమిషన్ ఇచ్చే సిఫార్సుకు చట్ట బద్దత లేదన్నారు. ఎస్సీ. ఎస్టీ రిజర్వేషన్ల అంశం పార్లమెంట్ పరిధి లో ప్రెసిడెంషనల్ ఆర్డర్స్ 1950 ఉంటుందని రాష్ట్ర. కేంద్ర సర్కార్ లకు అధికారం లేదన్నారు

పార్లమెంట్ చేయవలిసిన పనిని రాష్ట్ర %చీణూ% సర్కార్ చేయటం రాజ్యాంగం ఉల్లాంగానే అవుతుందన్నారు. ఎస్సీ కుల జాబితా లోని 59 కులాల్లో మాలల అత్యధిక జనాభా కలిగిఉ న్నారని.. వీరిని తక్కువ జనాభా గా చూపించడం కోసం గ్రామాల్లో మాలలను క్రిస్టియన్ లు గా మార్చి సోషల్ అడిట్ గా చేసి పంచాయతీ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం సరైనది కాదన్నారు. 2023 నాడే వాలింటర్స్ వ్యవస్థ రద్దు ఐనదని.. వాళ్లు చేసిన కుల గణన లెక్కలకు చట్ట బద్దత లేదన్నారు.రాష్ట్ర%శీ% లో మాలలు కోటి జనాభా వరకూ ఉన్నారని..కానీ 1981 జనాభా లెక్కలను ఏక సభ్య కమిషన్. ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని చూస్తున్నారని ఆరోపణలు చేసారు.ఎస్సి వర్గీకరణ ద్వారా దళితుల కాళ్ళు నరకడానికి మనువాద పాలకులు చూడటం కుల వివక్షత. అంటరానితనం ను పాటిస్తున్నాయని ఆరోపణలు చేసారు. రాజ్యాంగం ఎస్సీ లకు కల్పించిన ఉమ్మడి రిజర్వేషన్లల హక్కులను ద్వ%శీ%సం చేసి.. చివరకు రిజర్వేషన్ ల ను ఎత్తివేయడానికి మోడీ. చంద్రబాబు %చీణూ% సర్కార్ లు కుట్రలు కు పాల్పడుతున్నారని ఆరోపణలు చేసారు.ఇదే అంశం పైన ఆగస్టు 1 న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ జస్టిస్ చంద్ర చూడ్ బెంచ్ ఇచ్చిన అస్పష్టత తీర్పు పైన భారత పార్లమెంట్ లో చర్చించాలని కేంద్ర సర్కార్ ను కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు.

## ఈనెల 14 న మౌలాలి దర్గా 'ఉర్సు ఉత్సవాలు' ప్రారంభం

### పాతబస్తీ నుంచి మౌలాలి దర్గాకు చేరిన 'నకరా'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మహమ్మద్ ప్రవక్త అల్లుడు హజరత్ అలీ పుట్టిన నెల సందర్భంగా ఓల్డ్ సిటీ నుండి మౌలాలి గుట్టపైకి 'నకరా' నిర్వహించారు. పాతబస్తీ లోని మౌలాలి కా చిల్లా నుంచి వివిధ ప్రాంతా ల మీదుగా బుధవారం మౌలాలి గుట్టకు 'నకరా' చేరుకుంది. మౌలాలి దర్గా చుట్టు పక్కల ముస్లిం మైనార్టీ సోదరులకు సమాచారం కొరకు వీధి వీధినా ఒంటె పైన 'నకార' నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా మౌలాలి దర్గా సూపరింటెండెంట్ సయ్యద్ మాట్లాడుతూ... మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభ మవుతాయని ప్రజలకు తెలియడం కోసం నకరా నిర్వహిస్తుంటారని చెప్పారు. గత 450 సంవత్సరాలు నుండి ఈ విధంగా ప్రచారం నిర్వహించటం జరుగు తుందని తెలిపారు. ఈనెల 13వ తారీకు రోజున హజ్రత్ ఆలీ పుట్టిన రోజు సందర్భం గా మౌలాలి హజరత్ అలీ బాబా దర్గా గుట్టపై వారం రోజులు ఉర్సు ఉత్సవాలు (జాతర) జరుగుతాయని వివరిం చారు. 14వ తేదీ రాత్రి నుండి 17వ తేదీ వరకు భక్తులు అందరూ పంజాబాబా దర్గాను దర్శించుకునే అవకాశం ఉందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రజాఆలీ, ముజీబ్, జమ, సజాద్, ఇబ్రహీం, ఖుద్దూస్ తో పాటు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో పార్కులను కబ్జాకు గురికానివ్వం

### అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



ఆల్వాల్,మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 134,ఆల్వాల్ డివిజన్ లో కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచేందు ఉద్దేశించి ఏర్పాటు చేసిన పార్కులను అన్ని వసతులతో అభివృద్ధిపరచి ఆయా కాలనీ వాసులకు అందుబాటులోకి తెస్తామని, ఎట్టి పరిస్థితుల్లోను పార్కు లను అన్యాక్రాంతం కాకుండా పటిష్టమైన చర్యలు చెపడతామని ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఆమె డివిజన్ పరిధిలో శ్రీనివాస్ నగర్ లో జరుగుతున్న అంతర్గత రోడ్డు పనులను అభివృద్ధి పనులను ఆమె పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్గత రోడ్లను కాలనివాసులకనుగుణంగా నిర్మించాలని నాణ్యత విషయం లో ఎలాంటి తప్పిదాలు జరుగరాదనీ అధికారులకు ఆమె సూచించారు.గీత స్కూల్ ప్రక్కన గల 665 చదరపు గజాల పార్కు స్థలాన్ని ఖబ్జాకు గురికాకుండా చూస్తానని ఆమె కాలనీ వాసులకు మాట ఇచ్చారు.కార్యక్రమం లో అధికారులు డి. ఈ., ప్రశాంతి, ఏ., ఈ., అభిషేక్, రామారావు, కాలనీ వాసులు హరినాథ్ రావు, సునీల్, రఘురామ్ రెడ్డి, సతీష్, రాజేశ్వర్ రెడ్డి, వర లక్ష్మి, నాయకులు ప్రేమ్ కుమార్, యాదగిరి గౌడ్ సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజే కాలనీలో కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పర్యటన



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ :మౌలాలి డివిజన్ పరిధిలోని ఎంజే కాలనీలో గురువారం స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె, స్థానికులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా స్థానికులు లక్ష్మి, మల్లేశ్వరరావు, ప్రసాద్ చౌదరి, పాషా, లలిత, బబిత,వాణి నటరాజ్ లు మాట్లాడుతూ..వీధి నెంబర్ 6లో రోడ్డు అధ్వానంగా తయారైందని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ..కాలనీ వాసులు తన దృష్టికి తెచ్చిన ఈ సమస్యను సాధ్యమైనంత త్వర గా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఇ మధురిమ, ఉదయ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేస్ –2 రింగ్ రోడ్డు వద్ద గురువారం చింతల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృఎద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. మూడు పర్యాయాలు నా గెలుపులో కీలకంగా వ్యవహరించి హ్యాట్రిక్ గెలుపును అందించిన పద్మశాలి కులస్తులకు ఎప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. అనంతరం చింతల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాలడుగు సత్యనారాయణ జన్మదినోత్సవం సందర్భంగా కేకును కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం.గౌరిష్, మేడ్చల్ ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్, అధ్యక్షులు పాలడుగు సత్యనారాయణ, ముఖ్య సలహాదారులు పెద్ది మల్లేశం, పెండ్యం లక్ష్మి నర్సయ్య, ఉపాధ్యక్షులు భూ లక్ష్మణ్,



బొంట్యాల రాజు, గోలి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సిలివేరి ఆంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరి సత్యనారాయణ, కోశాధికారి నక్క గణేష్, కార్యవర్గ సభ్యులు కుమారస్వామి, వైకుంఠం, దాసి ఆంజనేయులు, బొల్లు నర్సింహులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న : డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని సురభి వారధి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వ రరావు అన్నారు. గురువారం సాయంత్రం సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వ ర్యంలో సికింద్రాబాద్ ఆశ్రీత హోమ్ లో ఉంటున్న 40 మంది పిల్లలకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వర రావు మాట్లాడుతూ... సైదాబాద్ కు చెందిన డాక్టర్ డి.శోభా రాణి అంద చేసిన ఆర్థిక సహాయంతో ఆమె తల్లి డి.మణెమ్మ జ్ఞాపకార్థం నేడు 40 మంది పిల్లలకు భోజనా లు పెట్టా మన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన దాత డాక్టర్ డి.శోభా రాణికి, ఆయన కృఎతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళలో జరిగే చిన్న చిన్న శుభకా ర్యాల కు ఆడంబరాల కోసమని డబ్బులు వృఎధా చేయకుండా పేదలకు ఉపయోగ పడే విధంగా ఖర్చు చేస్తే ప్రయో జనం ఉంటుందన్నారు. పేదలకు సేవ చేయడం లోనూ, వారిని ఆదు కోవడంలోనే తనకు నిజమైన సంతృఎప్తి లభిస్తుందని తెలిపారు. దాతలు తమ సేవా సంస్థకు విరాళం అందిస్తే వివిధ సేవా కార్యక్ర మాలకు వారి పేరున అందచేస్తానని చెప్పారు. అనాథ పిల్లలకి, వృఎద్ధాశ్ర మాలకి, మానసిక శారీరక దివ్యంగులకు, పేదల వైద్య



చికిత్సకు సరైన సదుపాయం లేని వారికి, నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి పుస్తకాలు పంపిణీ వంటి సహకారం చేయడం వలన వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కామేశ్వర రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణలో సహకా రం అందిం చిన సునీత, వెంకట్ రెడ్డిలకి ధన్యవాదాలు తెలియ జేశారు

## డాక్టర్ శోభనా దేశ్ పాండేకు సావిత్రిబాయి జ్యోతిరావు పూలే ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రముఖ విద్యావేత్త, సరోజిని నాయుడు వనిత మహా విద్యాలయ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శోభన దేశ్ పాండే కు ఈ ఏడాది భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి జ్యోతిరావు పూలే ఎక్సెన్సీ అవార్డు– 20 25 ను ఎంపీక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయన్ ముదిరాజ్ గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు .జనవరి 3 తేదీన శ్రీమతి సావిత్రిబాయి జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఈ అవార్డును ప్రధానం



చేయనున్నట్లు తెలిపారు. 36 సంవత్సరాలుగా విద్యారంగంలో అపారమైన సేవలు అందిస్తూ, బెస్ట్ టీచర్ గా 2017లో, మహాత్మా గాంధీ శాంతి పురస్కారం 2018లో, నేషనల్ సాలిడారిటీ కమిటీ ద్వారా విద్యారంగంలో ఎన్నో అవార్డులు పొందారన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి పొలిటికల్ సైన్స్ లో పిహెచ్డి పట్టా పొంది, సరోజినీ నాయుడు వనితా మహా విద్యాలయ లో 2018 నుంచి నేటి వరకు ప్రిన్సిపల్ గా సేవలందిస్తున్నారనీ చెప్పారు.జాతీయ అంతర్జాతీయ సదస్సులో ఆమె విద్యాభివృఎద్ధికై ఎన్నో సదస్సులను నిర్వహించి, పలు అవార్డులు అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు

# సర్వే ప్రక్రియను పరిశీలించిన కార్పొరేటర్ సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికపై జరుగుతున్న సర్వే ప్రక్రియను రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ మేరకు డివిజన్ వార్డు కార్యాలయంలో ఏఎంసీ బాలరాజుతో చర్చించి వివరాలు సేకరించారు. అనంతరం సీఎన్.రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనకు పెద్ద పీట వేస్తు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో అవినీతికి తావులేకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు సాధ్యమైనంత త్వరలో లబ్ధిదారుల ఎంపిక సర్వేను పూర్తి చేసి పేద ప్రజలకు ఇండ్లు అందేవిధంగా కృషి చేయాలని ఏఎంసీకి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణారావును కలిసిన కార్పొరేటర్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్‌లు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షులు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్‌బుక్స్‌ను అందజేసారు. ఈ కార్యక్రమంలో రాజు, బ్రహ్మం, విష్ణు, కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు గురువారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను కలిసి 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నంది కంటి శ్రీధర్ సహాయంతో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, ఎండి అలీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరంలో బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**: నర్సారెడ్డి భూపతిరెడ్డి**



దుండిగల్ మేజర్ న్యూస్ : కొత్త సంవత్సరంలో సరికొత్త లక్ష్యాల వైపు దూసుకెళుతూ అన్నిట విజయం సాధించాలని, ఆశలు, ఆశయాలు నిర్దేశించుకోవాలని, వాటిని నేరవేర్చుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర మైనారిటీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ సమీర్ ఖాన్ గురువారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు జలీల్ ఖాన్, రాష్ట్ర ఓబీసీ సెల్ జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, యువరాజ్ తదితరులు

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# శేరిలింగంపల్లి జంట సర్కిళ్లలో ముగ్గుల పోటీలు

చందానగర్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలోని 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు కుమారి , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు ఉమా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సత్కారం



సిద్దేంద్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు డా.దేవసేనను ఏపీ హైకోర్టు న్యాయమూర్తి బి.కృష్ణమోహన్,పార్థసారధి సత్కరించి అవార్డునుప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో గుంటూరులో జరిగిందని దేవసేన ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.అమరావతి తెలుగువెలుగుల పురస్కారం దేవసేన అందుకున్నారు. యువకళావాహిని ఈకార్యక్రమాన్ని నిర్వహించింది. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

### మైక్రో వాస్క్యులర్ సర్జరీ పూర్తి చేసిన,

# దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ వైద్యులు







హైదరాబాద్, మేజర్ న్యూస్: సంక్లిష్టమైన ఆరోగ్య సమస్యలకు, అందుబాటు ధరలలో పరిష్కారం చూపగల సత్తా కలిగి ఉంటామని దుర్గాబాయి దేశ్ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్, విద్యానగర్, వైద్య బృఎందం రుజువు చేశారు. (58) ఏళ్ళ గుమ్మల సాయన్న, నిజామాబాద్ జిల్లా వాసి, ఒక సంవత్సరం నుండి ముఖంలో వాపు, కుడి దవడ దగ్గర పెద్ద కణితి (10 సెం.మీ),కంట్లో నుంచి నీరు కారడం,మింగడానికి కూడా ఇబ్బంది వంటి తదితర సమస్యలతో బాధపడుతున్నారు. తగిన చికిత్స కోసం సాయన్న కుటుంబ సభ్యులు వైద్యులను సంప్రదించగా మాక్సిల్లరీ సైనస్ కార్సినోమా అనే వ్యాధితో బాధపడుతున్నారని తప్పనిసరిగా శస్త్రచికిత్స చేయాల్సిందేనని స్పష్టం చేశారు. దీంతో మాక్సిల్లరీ సైనస్ కార్సినోమా చికిత్స కోసం నిజామాబాద్, హైదరాబాద్ లోని ప్రముఖ హాస్పిటల్స్ ను ముందుగా సంప్రదించారు సాయన్న, తగిన పరీక్షలు నిర్వహించిన తర్వాత గత ఒక సంవత్సరం కాలంగా సరైన చికిత్స తీసుకోకుండా నిర్లక్ష్యం కారణంగా



వ్యాధి ఎక్కువగా ఉన్నందున చికిత్స ఖర్చు లక్షలలో అవుతుందని తేల్చారు. దీంతో దిక్కు తోచని స్థితి లో హైదరాబాదులోని దుర్గాబాయి దేశ్ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్, విద్యానగర్ గురించి తెలుసుకొన్న సాయన్న కుటుంబ సభ్యులు నేరుగా సంప్రదించారు. వారి కేసును పరిశీలించిన ప్రముఖ సర్జికల్ ఆంకాలజీ చికిత్స నిపుణులైన డా.యు. ఆజాద్ చంద్రశేఖర్, మెడికల్ డైరెక్టర్ సీనియర్ సర్జికల్ అంకాలజిస్టు,దుర్గాబాయి దేశ్ముఖ్ రెనోవా కేన్సర్ సెంటర్ వారు ఈ కేసును ఒక ఛాలెంజ్ గా పరిగణించి చికిత్సను ప్రారంభించారు .దీంతో సాయన్న కు అందించాల్సిన చికిత్స పై ప్రణాళికాబద్ధంగా ముందుకు కదలి ట్రూ కట్ బయాప్సీ, సిటీ హెడ్, నెక్ స్కాన్ హోల్ బాడీ పెట్–సీటీ స్కాన్ ల ద్వారా నిర్ధారణకు వచ్చి మైక్రో వాస్క్యులర్ సర్జరీ ని విజయవంతంగా పూర్తి చేశారు. వారు అందించిన శస్త్ర చికిత్సానంతర సేవలతో సాయన్న పూర్తి ఆరోగ్యంతో కేవలం వారం రోజుల్లోనే హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యారు. ఈ క్రమంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను దుర్గాబాయి దేశ్ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ మెడికల్ డైరెక్టర్ సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.యు.ఆజాద్ చంద్రశేఖర్ వెల్లడిస్తూ, దుర్గాబాయి దేశ్ముఖ్ హాస్పిటల్ 40 సంవత్సరాల చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా ఎంతో సంక్లిష్టమైన ఈ శస్త్ర చికిత్సను 10 నుండి 12 గంటల పాటు శ్రమించి తమ బృఎందం విజయవంతంగా పూర్తి చేయడం పట్ల సంతోషంగా ఉందని చెప్పారు. చాలా తక్కువ మందిలో వచ్చే ఈ వ్యాధికి శస్త్ర చికిత్సని విజయవంతంగా పూర్తిచేయడానికి రాడికల్ మాక్సిల్లెక్టమీ ఫ్రీ అంటిరోలటరల్ థై ఫ్లాప్, ఫ్రీ ఫ్లాప్ రికన్స్ట్రక్షన్ లాంటి అనేక రకాల సర్జరీలు చేయవలసి వచ్చిందని,అందులోనూ పేషెంట్ కుటుంబ సభ్యుల ఆర్థిక స్థితిని పరిగణలోనికి తీసుకోని సాధ్యమైనంతవరకు తక్కువ ఖర్చుతో, రాజీ లేకుండా చికిత్స అందించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా ఈ విజయంలో తనకు పూర్తి స్థాయిలో సహకారం అందించిన వైద్యులు, నర్సింగ్ పారామెడికల్ సిబ్బంది, ఇతర సిబ్బందికి ఆయన ధన్యవాదములు తెలియజేశారు. సంక్లిష్టమైన ఆరోగ్య సమస్యలకు, అత్యంత అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం, అంతర్జాతీయ స్థాయి చికిత్సా సదుపాయాలు ఉపయోగిస్తూ, మెరుగైన అత్యుత్తమ వైద్య చికిత్సలను సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే విధంగా అందిస్తున్నామని, ఈ సేవలను అవసరమైన వారు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మొట్ట మొదటిసారిగా దుర్గాబాయి దేశ్ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ లో ఇంతటి సంక్లిష్టమైన మైక్రో వాస్క్యులర్ సర్జరీ ని విజయవంతముగా పూర్తి చేయడం చాలా గర్వం గా ఉందని ఈ సర్జరీ లో పాల్గొన్న డాక్టర్లు అయినా డా.యు.ఆజాద్ చంద్రశేఖర్, మెడికల్ డైరెక్టర్ సీనియర్ సర్జికల్ అంకాలజిస్టు, డా.రాకేష్ శంకర్ గౌడ్, క్లినికల్ డైరెక్టర్, డా.రవికుమార్ రెడ్డి, కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, డా.రాకేష్ కుమార్, కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, డా.ఉల్లాస్, కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్, డా.శ్రీనాథ్,కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్, డా.సమంత్, కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్ట్,డాక్టర్.మధుసూదన్ రావు, మెడికల్ సూపరింటెండెంట్, శ్రీవల్లి, సెంటర్ హెడ్, తెలిపారు. పూర్తి ఆరోగ్యంతో కేవలం వారం రోజుల్లో నే డిశ్చార్జ్ కూడా చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సాయన్న కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఎంతో నిరాశ చెందిన తమకు దుర్గాబాయి దేశ్ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ వైద్యులు డా. ఆజాద్ చంద్రశేఖర్ ఎంతో నమ్మకం కలిగించి తిరిగి ఆశలు చిగురించేలా చేశారని చెప్పారు.ఎంతో నైపుణ్యంతో, నిబద్ధతతో విజయవంతంగా చికిత్స అందించించిన వైద్య బృఎందానికి, నర్సింగ్, ఇతర సిబ్బందికి ఎంతో ఋణ పడి ఉన్నామని వారిని మరువలేమని, ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు.




నూతన సంవత్సరం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు గురువారం కూకట్ పల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి తిరుమల తిరుపతి దేవాలయ క్యాలెండర్ ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సరం పురస్కరించుకొని టీపిసిసి ఆఫీసియల్ స్పోక్ పర్సన్ డాక్టర్ సత్యం శ్రీరంగం, బాలాజీ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృఎష్ణ రాజ్ పుత్ లు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

## బరిగెల హేమలతరాజుగౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 2): మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని ఛైర్‌పర్సన్ బరిగెల హేమలతరాజుగౌడ్ అన్నారు. గురువారంతుక్కుగూడ మున్సిపాలిటీ 12వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమలతరాజుగౌడ్ మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జపాల భవాన సుధాకర్, రాజమోని రాజు ముదిరాజ్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల రక్షణకై ప్రత్యేక చట్టం తేవాలి

## అంబేద్కర్ విగ్రహానికి టిఎస్‌యుటిఎఫ్ వినతి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 02): ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావడంతో పాటు ఇటీవల తుక్కుకూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ టిఎస్‌యుటిఎఫ్ ఆద్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. గురువారం టిఎస్‌యుటిఎఫ్ నాయకులు ప్రధానోపాధ్యాయుడిపై దాడిని ఖండిస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువులు చెప్పి ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుడితోనే విద్యార్థి కాళ్లు మొక్కించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రదానోపాధ్యాయుడు రాములుపై దాడికి పాల్పడ్డ అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఉపాధ్యాయ సంఘాల ఆద్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎప జిల్లా కార్యదర్శి వెంకటయ్య, నర్సిములు, ఫరూఖ్‌నగర్ మండల ప్రదాన కార్యదర్శి బి. సత్యం, యుటిఎఫ్ నాయకులు కృష్ణ, నర్సింలు, లక్ష్మిదేవమ్మ, సమత, జ్యోతిర్మయి, అరుణ, శేఖర్ గౌడ్, సురేందర్, శివరాములు, రవికుమార్, రాములు, మహేష్, డిటిఎఫ్ నాయకులుచంద్రశేఖర్, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 02):మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని జల్ పల్లి మున్సిపాలిటీ 18 వ వార్డు బిఆర్‌ఎస్ పార్టీ ఇన్చార్జ్ గుండు నర్సింగ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీరామ కాలనీలో నెలకొన్న సమస్యలను ఆమెకు వివరించారు. కాలనీలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లు, డ్రైనేజీ పెండింగ్ పనులు ఆగిపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారని, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే శ్రీరామ కాలనీలో గల సమస్యలపై అధికారులతో చర్చించి, పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నివాళి..



ప్రముఖ గాయని సాయి పావని భర్త ఎర్రోళ్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం గాంధీ నగర్ లో జరిగిన సంతాప సభలో పలువురు గాయనీ గాయకులు కుటుం సభ్యులు పాల్గొని ఎర్రోళ్ల సురేష్ కు ఘన నివాళులు అర్పించారు. : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**



నూతన సంవత్సర సందర్భంగా బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును ఆల్విన్ కాలనీ డివిజన్ టిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఎర్రగడ్డ..... తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్ అధ్యక్షులు కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి కమిటీ సభ్యులతో కలిసి గురువారం ఆ సంస్థ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో సిర్ర ఆనంద్ కుమార్, బండారి నగేష్ , చెన్నం శైల జ, కె.శ్రీ నివాస్, సలీం, దామర శ్రీనివాస్, రాజు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృ్యాష్ణారావు గురువారం బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీసీ రోడ్డు పనులు



ముషీరాబాద్ డివిజన్లోని భరత్నగర్లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ముషీరాబాద్ యువనాయకులు ముఠా జైసింహ ఏఈ మురళితో తో కలిసి పరిశీలించడం జరిగింది. స్థానిక నివాసితులతో నిమగ్నమై, వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించడానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు కొండా శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్, దీన్ దయాల్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, గంటల రాజు, టెంట్ శ్రీనివాస్,క్రాంతి,పరమేష్ చారీ, శ్రీకాంత్ యాదవ్కార్తీక్ యాదవ్,సాయి యాదవ్,గోరకనాథ్ తదితరులు పాల్గొన్నారు: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావుకు నూతన ఏడాది శుభాకాంక్షలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ ; బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావును బిజెపి మోర్చా ఎస్సీ హాస్టల్స్ కన్వీనర్ మల్లేష్ నూతన సంవత్సరం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నగర కార్యాలయంలో సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశ బోయిన శ్రీధర్ ఇతర బిజెపి నేతలతో కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

# తిరుమలకు సత్కారం..



ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ భవాని ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై తిరుమల శ్రీనివాసాచార్య జీవితం రచనలు నేటివారికి మార్గ దర్శనం కావాలి అని పేర్కొన్నారు రవీంద్ర భారతి లో రసమయి యం కే రాము కార్య క్రమాన్ని నిర్వహించారు. డాక్టర్. కేవీ రమణా చారి సభకు అధ్యక్షత వహించారు. తిరుమలను సత్కరించారు

**: ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్**